సోమసుందరంను కలసిన ఏపీయూడబ్ల్యూజే నేతలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో సిపిఐ పార్టీ సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులకు బుధవారం ఐజేయూ కార్యదర్శి, ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షుడు లోక్‌సత్తా పత్రిక ఎడిటర్ డి.సోమసుందరం హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సీహెచ్‌బీఎల్.స్వామి, ఏపీ ఈఎంజేఏ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి కిషోర్ చింతల, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాబ్జీ, ప్రెస్ క్లబ్ నాయకులు ఎ.డి.బాబు, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, శిక్షణ తరగతుల కో ఆర్డినేటర్ మాస్టర్ సన్యాసిరావు పాల్గొన్నారు. అంతకుముందు గత ఏడాది మరణించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము కుటుంబాన్ని

ప్రపంచ బ్యాడ్మింటన్ పోటీల కోచ్‌గా పోలిరెడ్డి

విశాలాంధ్ర - యలమంచిలి: స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ పోలిరెడ్డి భారత దేశ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ జట్టుకు కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు కేఐటీ డీమ్డ్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ జనరల్ నుంచి తమకు సమాచారం అందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల విశ్వవిద్యాలయాల స్థాయి ఆటల పోటీలు ఈనెల 28 నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు చైనా దేశంలోని చెంగ్డునగరంలో జరగనున్న ఈ పోటీలలో ప్రపంచంలోని వివిధ దేశాల విశ్వవిద్యాలయాల జట్లు పాల్గొననున్నాయి. ఆ జట్టుకు కోచ్‌గా యలమంచిలి శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పోలిరెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు డాక్టర్ పోలిరెడ్డిని అభినందించారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ఏది సీఎం సారూ.....

విశాలాంధ్ర - భీమిలి: పేదల పక్షాన ఆలోచన చేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా పాలన సాగించే ప్రభుత్వాలను చూసాం కానీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను వంచించే ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోయే ప్రభుత్వాన్ని రాష్ట్రంలో చూస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి గంటా నూకరాజు సంఘీభావం తెలియజేసారు. అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన సీఎం నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు.
అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వారికి కనీసవేతనం 26,000/-లు ఇవ్వాలని అన్నారు.

తూర్పు ఎయిర్ కమాండ్‌తో ఈఎన్‌సీ భేటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈస్టర్న్ ఎయిర్ కమాండ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఎయిర్ మార్షల్ ఎస్పీ ధర్కర్ బుధవారం ఈస్టర్న్ నేవల్ కమాండ్‌ని సందర్శించారు. అనంతరం వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తాను మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రతా సవాళ్లతో పాటు పరస్పర మద్దతు, వారి కమాండ్‌ల క్రింద ఉన్న ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆస్తులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

సెప్టెంబర్‌లో రేడియేషన్ టెక్నాలజీపై జాతీయ సదస్సు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం అణుభౌతిక శాస్త్ర విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అడ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (ఎన్ఏఏఆర్ ఆర్-ముంబాయి) సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు పోస్టర్ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కలసి ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 28, 29 తేదీలలో 'రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్' సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఏ.డి.పి రావు, డాక్టర్ పి.వి లక్ష్మీనారాయణ, డాక్టర్ పి. మధుసూధన రావు, డాక్టర్ ఎస్. అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు మేలు

విశాలాంధ్ర - కె.కోట పాడు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమయ్యే ధ్రువపత్రాలు ఎటువంటి రుసుం చెల్లించ కుండా అందజేయడం జరుగు తుందని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని కింతాడ, కె.సంతపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఈ కార్యక్రమం ఒక వరం అన్నారు. కింతాడ సచివాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు బృందం కార్యక్రమం నిర్వహించగా, కె.సంతపాలెంలో ఎంపీడీవో కే.శచిదేవి బృందం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, సర్పంచులు బండారు ముత్యాల నాయుడు, చల్ల మంగ, ఎంపీటీసీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గడప-గడపకూ 100 రోజులు పూర్తి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు 472 సచివాలయం పరిధిలో గల బాజీ జంక్షన్, రెడ్డి వీధిలలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వ ర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏ.పి.ఎం.ఎస్.ఎం.ఇ.డి.సి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ విచ్చేసి సుమారు 400 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదలుపెట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, నమ్మి శ్రీను, చుక్క పైడిరాజు రెడ్డి, దొడ్డి సతీష్, చుక్క అప్పలస్వామి రెడ్డి, దేరెళ్ల సత్యనారాయణ రెడ్డి, తంబి రెడ్డి, చుక్క అప్పలస్వామి, వీర్రాజు, బల్లంకి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రతి మహిళ తన జీవితంపై తగిన అధికారాన్ని, నియంత్రణను కలిగి ఉండాలని, తన నిర్ణయాలను తానే తీసుకోవాలని, అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నూతనంగా డిగ్రీలో ప్రవేశించిన విద్యార్థినులకు మహిళా సాధికారతపై ప్రత్యేక తరగతులను ఆమె ప్రారంభించారు. మహిళలంతా విద్యావంతులు కావాలని, ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు వై.ప్రేమలత, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధి సిస్టర్ జానీస్, కళాశాల సీనియర్ అధ్యాపకురాలు ఎ.ఆదిలక్ష్మి, అధ్యాపకులు వి.అంజలీదేవి, డి.జయశ్రీ, ఎ.సంధ్యారాణి పాల్గొన్నారు.

వెలమల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలో వెలమ సంఘాన్ని ఏర్పాటు చేసి వెలమ కులస్తుల సంక్షేమానికి కృషిచేసి బలోపేతం చేస్తామని వెలమ కులం ప్రతినిధులు చెప్పారు. స్థానిక అనంతవరం గ్రామంలో అనంతవరం, పెంట, పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ గ్రామాల్లో ఉన్న వెలమ కుటుంబ పెద్దలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెలమ ప్రతినిధులు మాట్లాడారు. మండలంలో వెలమ కులస్తులు ఉన్న గ్రామాల్లో వెలమ సంఘం ఏర్పాటు కాకపోవడం వలన వెలమలలో ఐక్యత కొరవడి నష్టపోతున్నామని, ఇతర కులాలకు చెందిన కొంతమంది మా వెలమ కులస్తులను రాజకీయంగా అణచివేస్తూ వారికి తొత్తుల్లా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వెలమ కులం పెద్దలు గొర్రెపాటి ఎర్రిబాబు, కిలపర్తి సత్యనారాయణ, కసిరెడ్డి ప్రభాకర్‌రావు, రొంగలి సూరి నాయుడు, గొర్లె సత్యం, గొర్లి బంగారు నాయుడు, పాసిల వెంకటరమణ, పోలుపర్తి పైడ్రాజు, కరిమిరెడ్డి రవికుమార్, లగుడు బంగారు నాయుడు, లగుడు దేముడు బాబు, అడిగర్ల చెంచు నాయుడు, లగుడు పైడం నాయుడు, కరిమిరెడ్డి మల్లు నాయుడు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదవారికి రక్ష

విశాలాంధ్ర - ఆనందపురం: అనందపురం మండలం గిడిజాల, కణమాం గ్రామపంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమం భీమిలి శాసనసభ్యులు అవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 11 రకాల సేవలను వాలంటీర్లు సచివాలయాలు ద్వారా నేరుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హత ఉండి పథకాలు రాని లబ్ధిదారులు జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఇన్కమ్ టాక్స్ కారణంగా తొలగించబడిన రేషన్ కార్డ్ లబ్ధిదారులు మరల రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాలు కొరకు సుమారు 130 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దిబ్బడిపాలెం, వేమగొట్టిపాలెం ,లక్ష్మీదేవి పేట గిడిజాలలో స్మశాన వాటిక నిర్మాణానికి 32 లక్షలు నిధులు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్ షినగం అప్పలరాజు శాసనసభ్యులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్య పద్మ, ఎంపీడీవో లవ రాజు, తాసిల్దార్ లోకవరపు రామారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పీటిసి కోరాడ వెంకట్రావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, వైఎస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ ,స్థానిక సర్పంచులు శషినగం అప్పలరాజు,ఆబోతు అప్పలరాము, నాయకులు మజ్జి వెంకట్రావు ,శ్రీకాంత్ రాజు, బి మణిశంకర్ నాయుడు, కోరాడ ముసలి నాయుడు,పినిశెట్టి సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇది చెరువా...డంపింగ్ యార్డా.....?

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆనందపురం టు బోని రహదారికి ఆనుకుని ఉన్న పూర్లవాడ చెరువు ప్రకృతికి చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అలాగే రవాణా చేసే వాహనదారులకు అతి సుందరంగా కనిపిస్తుంది.

కానీ ఇప్పుడు ఆ చెరువు పరిస్థితి రోజురోజుకీ చెత్తాచెదారంతో, కుళ్లిపోయిన వ్యర్థాలతో చెరువులో అడ్డదిడ్డంగా పడవేస్తున్నారు. దీనివలన వాహనదారులకు అక్కడి నుంచి వస్తున్న దుర్వాసనను భరించలేకపోతున్నారు. అనేకసార్లు ఈ చెరువు గురించి అనేక పత్రికల్లో కథనాలు ప్రచురించినప్పటికీ, బాధ్యతగా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ చెరువును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉంది గనుక అక్కడ చెత్తాచెదారం వేయకుండా బాధ్యత తీసుకోవాలని సంబంధిత అధికారులు ఈ చెరువును శుభ్రం చేయించి అక్కడ ఒక బోర్డును ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

మూడు నెలల్లో నూతన జల విహారి: పీఓ అభిషేక్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: దేశ విదేశాల పర్యాటకులకు ప్రఖ్యాతిగాంచిన చాపురాయి జల విహారిని మూడు నెలల్లో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్ తెలిపారు. బుధవారం దుంబ్రిగూడ మండల కేంద్రంలోని గల చాపురాయి జలపాత విహారిని సందర్శించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చే చాపరాయి జలపాతాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు 25లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అసంపూర్తిగా నున్న శివాలయం గుడి నిర్మాణ పనులు కూడా చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. అలాగే చాపరాయిలోని చిరు యావరస్తులకు షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్, తహశీల్దార్ నాగమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

మ్యుటేషన్‌పై రైతులను చైతన్య పరచాలి

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జగనన్న సురక్షలో రైతులు ఎక్కువ మంది మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకునేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలోని గోపాలపట్నం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఇందులో 98 కుల, 90 ఆదాయ దృవపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ జగనన్న సురక్షలో ఎక్కువ మంది రైతులు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు వారికి చెందిన భూములు మ్యుటేషన్ చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈసందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను సర్పంచ్ పన్నీరు బాబ్జి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్, బాబూజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివరావు, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్‌డి వై.సత్యనారాయణ, డిటి కె.నూకరాజు, పంచాయతీ కార్యదర్శి బిఎబిఎల్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పాల్తేరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, సర్పంచ్ గోసల కృష్ణ, తహశీల్దార్ కె.జయప్రకాష్, కొంకిపూడి రామకృష్ణ, అనిశెట్టి వెంకటసూరి, విశ్వనాధుని శ్రీను, విశ్వనాధుని శ్రీనివాసరావు, గణేష్, బద్రినారాయణ పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలోని రోడ్లు జంక్షన్‌ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ పరిధిలో డిఆర్ఎం కార్యాలయం నుండి దొండపర్తి, అక్కయ్యపాలెం నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే కార్యాలయం నుండి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రధాన రహదారుల్లోను, జగ్గారావు బ్రిడ్జి, వద్ద పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే పారిశుద్ధ కార్మికులచే పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి రహదారులు శుభ్రపరచాలని, దుకాణాలు ముందున్న చెత్తను దుకాణదారులే తొలగించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి దుకాణం ముందు చెత్తబుట్టలు ఉండేలా చూడాలని ఆదేశించారు. అనంతరం గవర్నర్ బంగ్లా నుండి నౌరోజీ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను ఆదేశిస్తూ వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్లు ఆర్.వి.జి.కృష్ణ, శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఏసీపీలు రఘునాథ, వినయ ప్రసాద్ కార్యనిర్వాహక ఇంజనీరు రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష అందరికీ రక్ష

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డులో అన్ని సచివాలయాలకు సంబంధించి జగనన్న సురక్ష క్యాంపును తెలుకుల వీధి గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పురపాలక శాఖ రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ పి.కోటేశ్వరావు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు అవసరమైన పత్రాలను అందించడమే జగనన్న సురక్ష క్యాంపు లక్ష్యమని అన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటికే సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైసిపి ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి, జోన్ 6 జోనల్ కమిషనర్ పొందూరి సింహాచలం, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, డీ. సీ.యం.యస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, 87వ వార్డు వై.యస్.ఆర్.సీ.పీ ఇన్‌చార్జ్ కోమటి శ్రీనివాసరావు, కార్పొరేటర్‌లు భూపతిరాజు సుజాత, ఇల్లపు ప్రసాద్, వార్డు ఇంచార్జులు బోగాది సన్యాసిరావు, ధర్మాల శ్రీనివాస్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, జె.సీయస్. క్లస్టర్ ఇంచార్జ్ వాడపల్లి రామచంద్ర రాజు, డైరెక్టర్స్ చిత్రాడ కనక సూర్య పద్మావతి, వార్డు వై.యస్.ఆర్.సీ.పీ నాయకులు బొడ్డ గోవింద్, కోమటి రమాదేవి, చిత్రాడ వెంకట రమణ, ప్రగడ వేణుబాబు, ఎన్నేటి రమణ, దుగ్గపు దానప్పలు, యం.యల్.ఒ హేమంత్, వెంకటేష్, కన్వీనర్స్, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనకే రోడ్డు విస్తరణ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్ది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రధాన రహదారిని విస్తరణ చేయడం జరిగిందని ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. పాడేరు ప్రధాన రహదారిలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ ప్రయాణీకులకు నడక దారి, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడమే రోడ్డు ఆక్రమణల అని ఉద్దేశ్యమని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో రూ.57 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేస్తామన్నారు. ప్రధాన రహదారికిరువైపుల ఉన్న మట్టి రోడ్డులో టైల్స్ వేసి ఆధునీకరిస్తామన్నారు. ప్రధాన రహదారిలో వర్షం నిల్వలేకుండా రోడ్డు నిర్మాణం చేస్తామని అన్నారు. రహదారులు భవనాలు, ట్రాన్స్కో అధికారులతో పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద రోడ్డు విస్తరణ చేస్తున్నామని చెప్పారు. దుకాణ యజమానులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆధునీకరణ పనులు చేస్తామని పేర్కొన్నారు. రోడ్డులో నడిచి వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందుల ఉండకూడదన్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ పెట్టడానికి రోడ్డు ఇంకా వెడల్పుగా ఉండాలన్నారు. జాతీయ రహదారి. ఎక్కడా ఊరు మధ్యలో నుండి వెళ్లదన్నారు. హుకుంపేట, అరకు వ్యాలీ, పాడేరుకు బైపాస్ రోడ్డు వేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న దుకాణదారులకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్లు విస్తరణ చేస్తామన్నారు.

అక్రమ బదిలీలు నిలిపివేయాలి

విశాలాంధ్ర - తగరపువలస: తక్షణమే అక్రమ బదిలీలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13వ తేదీన డీఈఓ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్టు ఉపాధ్యాయ సంఘాల విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్‌లు తెలిపారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

క్యాన్సర్ బాధిత టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలో బయ్యవరం గ్రామంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న సీనియర్ టీడీపీ కార్యకర్త వీరాబత్తిన సత్యనారాయణకు మానవతా దృక్పథంతో టీడీపీ జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి, సోమవరం సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు 25వేల రూపాయలు ఆర్థికసాయాన్ని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షించారు. కాగా గొంతిని శ్రీనివాసరావు సేవాభావాన్ని రమణమూర్తి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, కశింకోట మండల టీడీపీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకినాయుడు, సిహెచ్.ప్రసాద్, ఎస్.కె.బాబర్, సీరం లక్ష్మీ, కలగా సన్యాసినాయుడు, గుమ్మాల మాణిక్యం, చెట్టుబిల్లి అప్పల నాయుడు, గొల్లవిల్లి ప్రవీణ్, ఆరిపాక వీరబ్రహ్మం, గడసాల శ్రీను, గూడేపు ఈశ్వరరావు, చోడే సూరప్పారావు, గంగరాజు, చెప్పేటి రాజు, గొల్లవిల్లి సతీష్, పాల్గొన్నారు.

ఎల్‌వీపీఐ వైద్యులు డాక్టర్ రావుకి అరుదైన గౌరవం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఇటీవల జూలై 2023 సంవత్సరానికి యు.కె.లోని ఆక్స్ ఫర్డ్‌లో నిర్వహించిన 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్‌లో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యక్షులు డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు పాల్గొన్నారు. యు.కె.లోని ఆక్స్ ఫర్డ్‌లో నిర్వహిస్తున్న 106 సంవత్సరాల చరిత్ర గల ఈ సదస్సులో ఉపన్యసించిన మొట్టమొదటి భారతీయ ఆప్తమాలజిస్ట్‌గా డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు రికార్డు సృష్టించారు. 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్ సదస్సులో పాల్గొని ఆప్తమాలజీవల్ కాంగ్రెస్ సదస్సులో ఉపన్యసించిన ఆయన కార్నియా కేర్ సిస్టమ్ ఎవల్యూషన్ అనే అంశంపైన చేసిన ప్రసంగం పలువురి ప్రసంసలు అందుకుంది. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తరపున 106వ ఆక్స్‌ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్ సదస్సులో పాల్గొని అపూర్వమైన గౌరవం పొందిన డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావును ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

నిమ్మలపాడు మైనింగ్‌పై ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని వాలాసి పంచాయతీ ఏపీఎండీసీ ఆధ్వర్యంలో ఉన్న నిమ్మలపాడు మైనింగ్‌లో బినామీ వ్యక్తులు పేరుతో ఉన్న లీజులు రద్దు చేసి స్థానిక సొసైటీకి లీజులు ఇవ్వాలని వాలసిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి పాల్గునకు నిమ్మలపాడు, రాళ్లగరువు, కరవలస గ్రామ గిరిజనులు వినతి పత్రం అందజేశారు. ఏపీఎండీసీ ఆధ్వర్యంలో ఉన్న మైనింగ్‌ను స్థానిక సొసైటీకే లీజులను అప్పగించాలని, గత మూడు నెలల క్రితం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, ఏపిఎండిసి అధికారులకు, దృష్టికి కూడా తీసుకొని వెళ్ళనట్లుగా, స్థానిక గిరిజనులకు మేలు జరిగేలా చూడాలని గిరిజనులు కోరారు.

నిరుద్యోగ యువతకి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఎన్‌టీపీసీ సింహాద్రి వారి సౌజన్యంతో సిఐ పిఈటి విజయవాడలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉపాధికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిఐ పిఈటి జాయిన్ డైరెక్టర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 30 మంది యువత విజయవాడలో శిక్షణలో ఉండగా మరొక 30 మందికి అవకాశం కల్పిస్తున్నారని, అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని ఎన్‌టిపిసి సింహాద్రి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల్లో స్థానికంగా ఉండి, 10వ తరగతి విద్యార్హత, 18 -30 సం.లు మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతకు విజయవాడలో పోలిట్రప్స్ టెక్నాలజీ నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణను 6 నెలల పాటు ఇచ్చి, అనంతరం వారికి సర్టిఫికెట్‌తో పాటు విశాఖపట్నం, అనంతపురం, హైదరాబాద్, బెంగుళూరు, హొసూర్, చెన్నై ప్రాంతాలలో ప్రముఖ ప్లాస్టిక్స్, అనుబంధ సంస్థలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణాకాలంలో ఉచిత భోజన, వసతి సదుపాయాలతో పాటు నెలకు 3,000/- స్టయిఫండ్‌ను అందిస్తామని తెలిపారు. వివరాలకు 7893586494 నెంబర్లో సంప్రదించి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 15 లోపు పూర్తి చేసుకోవాలని శేఖర్ సూచించారు.

జిల్లాలో 4955 ధృవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,955 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మండలాల పరిధిలోని 17 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించమన్నారు. 12,883 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 4,955 వినతులు రాగా, 15722 టోకెన్లు నమోదు చేయడం జరిగిందన్నారు. 12,883 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,955 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని,13 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 7,915 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: గురుకుల పాఠశాలల్లో సీట్లు పెంచాలని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ అన్నారు. అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి రెండు విడతలుగా పెన్షన్ అందిస్తామని జగన్ మాయమాటలు చెప్పార న్నారు. ఆ దిశగా హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాటి బింబాబు, మాతే లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ జిల్లా సంస్కృతి విభాగం సామిరెడ్డి నాగబ్బాయి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు లోచలి సత్యనారాయణ, సభ్యులు నితిన్ కుమార్, కుంబిడి సింగి పంచాయతీ సోషల్ మీడియా పాలసీ వాసు, పాల్లుబోయిని సింహాచలం పాల్గొన్నారు.

ఎంఈఓగా లక్ష్మీ బాధ్యతలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం నూతన ఎంఇఓగా ఎం.లక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఇఓ1గా పని చేసిన నరేష్ ఇటీవల నక్కపల్లి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కోటవరట్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.లక్ష్మీ ఉద్యోగోన్నతిపై మాకవరపాలెం వచ్చారు. ఆమెను కార్యాలయ సిబ్బందితో పాటు ఉపాధ్యాయులంతా శుభాకాంక్షలు తెలిపారు.

జగనన్న సురక్ష కార్యక్రమంతో సత్వర సేవలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమంతో సత్వర సేవలు అందుతాయని మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. బుధవారం మాకవరపాలెం మండలం వజ్రగడ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీను, వైసిపి నాయకులు పెట్ల భద్రాచలం, మండల సచివాలయం కన్వీనర్ చిటికల రమణ, గ్రామ సీనియర్ నాయకులు త్రినాథ్, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, వలంటీర్లు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలో కోడూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపిపి రాజారావు, ఎంపిడిఒ అరుణశ్రీ, డిటి శంకరరావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి

విశాలాంధ్ర - పెదబయలు: అడుగులపుట్టు, గోమంగి సచివాలయాలలో జగనన్న సురక్ష నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఏదైనా మంజూరు కాకపోతే వెంటనే అందిస్తామని అన్నారు. ఏడు రోజులుగా ఇంటింటా సర్వే నిర్వహించి సుమారు 784 మంది పౌరులకు ధృవపత్రాలు అందించినట్టు తెలిపారు. గోమంగి గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో తహశీల్దార్ సుధాకర్, స్థానిక జిల్లా ప్రాదేశిక సభ్యులు కూడా బొంజుబాబు, సర్పంచ్, స్థానిక మండల ప్రాదేశిక సభ్యులు వారి చేతుల మీదుగా 379 మంది పౌరులకు ధృవపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు, మరొక వైస్ ఎంపీపీ పాంగి సోనే, అడుగులపుట్టు సర్పంచ్ వైస్ సర్పంచ్, జిల్లా పరిషత్ మాజీ సభ్యులు కొంటా సూర్యనారాయణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు చల్లంగి ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలోని ఆదివాసీ ప్రాంతాల్లో తాగునీటి కొరత

ప్రొఫెసర్ కెఎస్.చలం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సీలేరు, శబరి నదుల నుంచి నీటిని గోదావరిలోకి తరలించడం వల్ల పాత విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తీవ్ర తాగు నీటి కొరత ఏర్పడుతుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి యూపీఎస్సీ మాజీ ఛైర్మన్, మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెయస్.చలం తీసుకువెళ్లారు. ఇక్కడి నీటిని వినియోగించుకుని, గిరిజన ప్రాంతాలను పట్టించుకోకుండా గోదావరి ద్వారా తమ వనరులను కృష్ణాతో కలుపుతోందని కమీషన్ కు ఫిర్యాదు చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి నీటిని తరలిస్తున్నారయం, ఉపనదుల నీటిపై గిరిజనులు చట్టబద్ధంగా హక్కులను కలిగి ఉన్నారనే విషయాన్ని వివరించారు. దీంతో కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ కార్యదర్శికి నోటీసు జారీ చేసిందని, దీనిపై నివేదిక ఇవ్వాలని నోటీసులో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు సూచించిందన్నారు. 4 వారాల్లోగా తీసుకున్న చర్యల నివేదిక ఇవ్వాలని హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందన్నారు.

కారడవిలో నిలిచిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర - సీలేరు: ఘాట్ రోడ్డులో కండీషన్‌లో లేని బస్సులను నడపటం వల్ల తరచూ నిలిచిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. రాత్రి సమయాల్లో కారడవిలో బస్సులు నిలిచిపోతుండటంతో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి భద్రాచలం విశాఖపట్నం నైట్ సర్వీసు దారకొండలో నిలిచిపోవడంతో ప్రయాణికులు రెండున్నర గంటల సేపు బిక్కుబిక్కుమంటూ గడిపారు. పిటిడి మధురవాడ డిపోకు చెందిన భద్రాచలం విశాఖపట్నం నైట్ సర్వీసుకు గేర్ బాక్సులో సాంకేతిక సమస్య ఏర్పడటంతో సోమవారం అర్ధరాత్రి జీకేవీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో నిలిచిపోయింది. 36 మంది ప్రయాణికులతో వెళుతున్న ఈ బస్సు కారడవిలో నిలిచిపోవడంతో ప్రయాణికులు నరకం చూశారు. ఈ విషయాన్ని పిటిడి ఉన్నతాధికారులకు తెలపడంతో విశాఖపట్నం నుంచి సీలేరు వెళ్లే బస్సును రాత్రి 11 గంటలకు అక్కడ ప్రయాణికులను దించేసిన తర్వాత దారకొండ పంపించారు. రాత్రి 12.30 గంటల తర్వాత బస్సులో ప్రయాణికులను విశాఖపట్నం పంపించే ఏర్పాట్లు చేశారు. అయితే మంగళవారం ఉదయం 6 గంటలకు సీలేరు నుంచి విశాఖపట్నం వెళ్లడానికి బస్సు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న. జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చు కోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి అన్నారు. స్థానిక సర్పంచి గెమ్మేల రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మల ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ, ఎంపీడీవోలు మాట్లాడుతూ తరతరాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం జగనన్న సురక్ష పేరిట 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించడం మంచి పరిణామం అన్నారు. జూలై 31 వరకు ఉచితంగా అందించే ఈ ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందడం ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు ఎంపీపీ అనూష దేవి ఎంపీడీవో ఆశాజ్యోతి లు సర్పంచ్ రమణమ్మ ఎంపీటీసీ పద్మలతో కలిసి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, కిటముల పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో ఆర్టీసీ కాంప్లెక్స్

- కనీస సౌకర్యాలు కరువు
- గ్రామీణ ప్రాంతాలకు బస్సులు పూజ్యం
- చిల్లరకు దందాలు, ప్రయాణీకుల వాహనాలకు రక్షణ కరువు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం, మాడుగుల నియోజక వర్గాలకు కేంద్రమైన చోడవరం ఆర్టీసి కాంప్లెక్స్‌లో కనీస సౌకర్యాలు కరువుతోపాటు, చిల్లరకు దందాలు చేస్తున్నారని ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాతో బాటు చుట్టుపక్కల సుమారు 40 గ్రామాలకు పైబడి విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు నిత్యం వేలాది మంది ప్రయాణీకులు చోడవరం కాంప్లెక్స్ నుండి రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రయాణీకులు, దుకాణాల ద్వారా లక్షల్లో ఆదాయం మెండుగా వస్తున్నప్పటికీ, త్రాగునీరు, సౌచాలయం (టాయిలెట్లు), వేచి వుండేందుకు బల్లలు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసి అధికారులు మొండిగా వ్యవహరిస్తున్నారు అని మహిళలు, ప్రజా సంఘాల వారు ఆరోపిస్తున్నారు. దీని పై కొంత మంది ప్రయాణీకులు, స్థానికులు చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అన్నారు. పేరుకే టాయిలెట్లు ఉన్నను, రన్నింగ్ వాటర్ లేక అపరిశుభ్ర వాతావరణంతో కాంప్లెక్స్ అంతా దుర్వాసన వస్తోందని నిత్యం ప్రయాణించే వారు చెబుతున్నారు. టాయిలెట్లు, పార్కింగ్ సౌకర్యం ఎలా ఉన్నప్పటికీ (రూ.10 నుండి 30 లు) చిల్లర కోసం ప్రజల పై దందాలు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ వుంచే వాహనాలకు ఎటువంటి రక్షణ లేకపోవడంతో తరచూ వాహనాల్లో నుండి పెట్రోలు దొంగతనం, పంక్చర్లు పెట్టడం వంటి అకృత్యాలకు పాల్పడుతున్నారు. మాడుగుల, చీడికాడ, తురువోలు, బుచ్చయ్యపేట, తదితర గ్రామీణ ప్రాంతాలకు బస్సులు లేక పోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎదో సమయంలో వచ్చే ఒక్క బస్సు కోసం రోజూ ముష్టి యుద్ధాలు తప్పనిసరి అవుతుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అనకాపల్లి జిల్లా ఆర్టీసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చోడవరం ఆర్టీసి కాంప్లెక్స్ లో కనీస సౌకర్యాలు తో బాటు గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం, చిల్లర వేధింపులు, వాహనాలకు తగిన రక్షణ కల్పించ వలసిందిగా ప్రయాణీకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా వాలంటీర్లు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా వాలంటీర్లు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని అరట్లకోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు - నేడు పనులను ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేఖర్లతో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రపంచం గర్వించే విధంగా రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఎవరైనా విమర్శలు చేస్తే మెచ్చుకునేలా ఉండాలని, పవన్ చేసిన విమర్శలు నొచ్చుకునేలా ఉన్నాయన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని, ఇళ్ల స్థలాలు మంజూరై పట్టాలు రాని వారికి పట్టాలు పంపిణీ చేయాలని గ్రామ వైసీపీ నాయకులు తూము రాజబాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, తూము రమణ, పేపకాయల అప్పారావు, మైలపల్లి అశోక చక్రవర్తి, కేశనకుర్తి సత్తిబాబు, కొంకిపూడి రామకృష్ణ, పలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - యలమంచిలి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఒక వరం లాంటిదని నియోజకవర్గ శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం యలమంచిలి మున్సిపాలిటీలో తులసీనగర్, మండలంలో ఏటికొప్పాక అలాగే రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామాలలో ఎంపీడీఓలు అప్పలనాయుడు, కె.ఎస్.కొండలరావుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంలా భావించి తాను పాదయాత్రలో చూసిన, విన్న ప్రజల కష్టాలను దూరం చేయడానికి వారికి భరోసా ఇచ్చిన విధంగా తన పాలనలో మొదటి రోజు నుంచే సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, మాజీ డిసిసిబి యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, ఇంచార్జ్ కమీషనర్ కె.వీరయ్య, కౌన్సిలర్ పార్వతి, మరిసీశ్వరరావు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్టు, హెచ్‌పీసీఎల్ ఎంఓయూ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు అథారిటీ, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఎంవోయూ కుదిరింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు , సింగుపల్లి హరిప్రసాద్ సిజిఎం రిటైల్ హెచ్పీసీఎల్ ఈ ఒప్పంద పత్రాల పైన పోర్టు కార్య నిర్వాహక కార్యాలయంలో బుధవారం సంతకం చేశారు. ఓఎస్‌టిటిలో రెండు అదనపు బ్రెస్టింగ్ డాల్ఫిన్స్ నిర్మాణం కోసం ఒప్పందం జరిగింది. ఇందుకోసం 13.36 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. మధ్యస్థ నౌకలను హ్యాండిల్ చేసేందుకు అనువుగా ఈ బెర్తు సామర్థ్యాన్ని 8.3 ఎం ఎం టి పి ఏ నుంచి 15 ఎంఎంటిపిఏ వరకు ఈ ఒప్పందంలో భాగంగా పెంచనున్నారు. పనులు అప్పగించినప్పటి నుంచి 18 నెలల కాలంలో ఇది అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ కార్యదర్శి టి వేణుగోపాల్ ఈ అంశాన్ని అధికారికంగా ధృవీకరించారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - నర్సీపట్నం: వైసీపీ ముసుగులో వలంటీర్లను రెచ్చగొట్టి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం నర్సీపట్నంలో సూర్యచంద్ర ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వలంటీర్లకి ఇవ్వాల్సిన అవసరం ఏంటి అని, సంక్షేమ పథకాలకి మన వ్యక్తిగత సమాచారం ఏ రకంగా ఉపయోగపడు తుందని ప్రశ్నించారు. మొత్తం మన కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని రాజ్యాంగబద్ధంగా ఎటువంటి నియంత్రణ, అలాగే ఎటువంటి ప్రభుత్వ అజమాయిషీ లేని వలంటరీ వ్యవస్థకి అందజేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే దుష్పరిమాణాలుకు ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఇదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే అతనిపై నిందలు వేసి మాట్లాడటం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, డాక్టర్ నారాయణరావు, లోకవరపు అప్పారావు, లోవ, బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, ప్రోగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కర్రి సంతోష్ పాల్గొన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

విశాలాంధ్ర - చోడవరం/రావికమతం: రాష్ట్రంలోని అధికార ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటరీ వ్యవస్థ పనితీరుపై, అందులో ఉన్న లోటుపాట్లపై స్పందించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పట్ల వైసీపీ రెచ్చగొట్టే విధంగా వాలంటీర్లను వీధుల్లోకి తీసుకువచ్చి పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యల్ని చేయించడాన్ని చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పీవీఎస్ఎన్ రాజు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లకి ఇవ్వాల్సిన అవసరం ఏంటి అని, సంక్షేమ పథకాలకి మన వ్యక్తిగత సమాచారం ఏ రకంగా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. మొత్తం మన కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని రాజ్యాంగబద్ధంగా ఎటువంటి నియంత్రణ, ఎటువంటి ప్రభుత్వ అజమాయిషీ లేని వాలంటరీ వ్యవస్థకి అందజేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే దుష్పరిమాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అన్నారు. అలాగే ప్రస్తుత రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీలతో, యువతకు సంబంధించి ఏదో చేయాలని తపనతో రాజకీయాల్లో ఉన్నారని, ప్రస్తుత సి.ఎం.జగన్ మోహన్ రెడ్డిలా రాజకీయాల్ని అడ్డుపెట్టుకుని ఆస్తుల్ని లక్షల కోట్లుగా పెంచుకోవడం కోసం లేరు అనే విషయాన్ని వాలంటీర్లు తెలుసుకొని పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటల్ని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు.

జగనన్న సురక్షలో 89 ధృవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి పంచాయతీ కార్యాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో సచివాలయం 2 పరిధిలో 89 కుల, ఆదాయ ధ్రువపత్రాలను అధికారులు, వైసీపీ నాయకులు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గోము వెంకటలక్ష్మి వాలంటీర్ వ్యవస్థ యొక్క పనితీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిడిఓ యదగిరీశ్వరావు, డిటి సత్యనారాయణ, వైసిపి నాయకులు వాడపల్లి రామలక్ష్మి, కనిగిరి దుర్గాప్రసాద్, కనిగిరి వీరబాబు, చీడిపల్లి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విలేకరి ఆర్కే మృతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల కేంద్రం వి. ఆర్. పురం, అంబేద్కర్ కాలనీకి చెందిన మన వార్త పత్రిక విలేఖరి బండి వెంకట రామకృష్ణ (45) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు రామకృష్ణ తెల్లవారు జామున అస్వస్థకు గురవ్వటంతో, కుటుంభ సభ్యులు స్థానికంగా ఉన్న ఒక ఆర్ ఎం పి వైద్యుడు వద్దకు తరలించి చికిత్స ఇప్పించినట్లు సమాచారం. అయినప్పటికి పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం కోతులగుట్ట ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతు రామకృష్ణ మృత్యువాత పడ్డారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియ గానే వివిధ పార్టీల రాజకీయనాయకులు, అధికారులు, తోటి పాత్రికేయ మిత్రులు, బంధువులు, స్నేహితులు, రామకృష్ణ మృత దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

యస్.రాయవరంలో భారీ వర్షం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని ఉదయం నుండి విపరీతమైన ఎండకాస్తు మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆకాశంలో మేఘాలు కమ్ముకున్నాయి. చినుకులు పడుతూ వర్షం ప్రారంభమై సుమారు గంట పైగా భారీ వర్షం కురిసింది. రోడ్లపై మురుకు కాలువలు గుండ నీరు ప్రవహించింది. పంట పొలాల్లో నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధర్మవరం వద్ద వర్షం నీరు సక్రమంగా వెళ్ళకపోవడంతో రోడ్డుపై నీరు నిలిచిపోవడం కోన వాని పాలెం వెళ్లే రోడ్డులో పడుకోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మిగతా యాత్ర కూడా దిగ్విజయంగా పూర్తి కావాలని కోరుకుంటూ ఆయన యాత్రకు మద్దతుగా 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో 75వ వార్డు తెలుగుదేశం పార్టీ 75వ వార్డు పరిసర ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, బాధితులకు బరోసా ఇస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, జిల్లా నాయకులు గోక్యాడ ముత్యాలు, పెద్దాడ సోము నాయుడు, శ్రిముషిరీ శ్రీనివాసరావు, 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, ప్రచార కార్యదర్శి బస అప్పల రెడ్డి, ఇతర నాయకులు నంబారు పైడయ్య, ములకలపల్లి పెంటయ్య, సరోజిని, లక్ష్మి, ఉరుకుటి అప్పారావు, సన్నీ, పాము తాతారావు, సాంబ, బొంగు రాజు, అప్పల రాజు, మొల్లి రమణ, పులి సురేష్ రెడ్డి (బాబీ), పెద్దా అప్పల స్వామి, కండిపిల్లి రమణ, గొందేసి రామి రెడ్డి, రాము నాయుడు, కాకినాడ అప్పల రాజు, ఈశ్వరరావు, సోము నాయుడు, వెంకటరావు, అనిల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల హక్కులపై బాలల కమిషన్ సమీక్ష

విశాలాంధ్ర - మధురవాడ: విశాఖ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమానికి అధికారులు చేపడుతున్న చర్యలపై బక్కన్నపాలెంలోని టిసిపిసి సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతారాం విభిన్న ప్రతిభావంతుల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.మాధవి నుండి, అధికారుల నుండి జిల్లాలో 18 ఏళ్ల లోపు విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారిని ఎన్ని రకాలుగా గుర్తించారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంధత్వం, చెవుడు, ఆర్థోపెడిక్ ఇబ్బందులు గల పిల్లల కోసం జిల్లాలో ఎన్ని పాఠశాలలున్నాయి, ప్రభుత్వ, ఎన్జీఓ సంస్థల సారథ్యంలో గల పాఠశాలల వివరాలు, విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సీతారాం మాట్లాడుతూ సమీక్షలో పిల్లల సంక్షేమం, హక్కులతో ముడి పడి ఉన్న అనేక సమస్యలు, ప్రాధాన్యతలు గుర్తించామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జే.మాధవి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సత్యన్నారాయణ, సి.డి.పి.ఒ ఎం.శ్రీదేవి, సూపర్ వైజర్‌లు బి.సరిత, ఎ.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, ఐ.సి.పి.ఎస్. ప్రతినిధి ఎ.ఆనంద్, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం యాజమాన్యం మొండి వైఖరిపై నిరసన

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఆదాని గంగవరం యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా నిర్వాసిత కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక నిరసనలు 9వ రోజు కొనసాగాయి. పెదగంట్యాడ గాంధీ జంక్షన్ వద్ద స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్ సిఐటియు గంగవరం పోర్టు కార్మికులకు మద్దతుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిరసన శిబిరాన్ని సందర్శించిన స్టీలు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శ్రీనివాస్, నమ్మి రమణలు నిరసన శిబిరాన్ని సందర్శించి వారు మద్దతు ప్రకటించారు. ఆదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. గంగవరం పోర్టు నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన నిర్వాసిత కార్మికులు జీతభత్యాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. జీతాలు పెంచమంటే ఆధాని పోర్టు యాజమాన్యం కార్మికుల ఉద్యోగాలు తొలగించడం దారుణమన్నారు. కార్యక్రమంలో గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులి రమణారెడ్డి, సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు, సిపిఐ నాయకులు పల్లెటి పోలయ్య, నాయకులు కణిత అప్పలరాజు, పాల వెంకయ్య, యూనియన్ నాయకులు వాసుపిల్లి ఎల్లాజీ, గంటిపిల్లి అమ్మోరు, మాద అప్పారావు, పేర్ల నూకరాజు, కదిరి సత్యానందం, గంటిపిల్లి లక్ష్మయ్య, కొవిరి అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు, రవాణా చట్టవ్యతిరేకం

విశాలాంధ్ర - సీలేరు: గంజాయి సాగు, రవాణా వంటివి చట్టవ్యతిరేకమని, ఒక్కసారి పాల్పడితే జీవితాంతం మిమ్మలను వెంటాడుతుందని చింతపల్లి అడిషనల్ ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ అన్నారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా గంజాయి సాగు వద్దు..సాంప్రదాయ పంటలు ముద్దు అన్న నినాదంతో గిరిజనులను గంజాయి సాగు నుంచి విముక్తి కలిగించి సాంప్రదాయబద్ధ సాగు వైపు దృష్టిని మళ్లించిన పోలీసులు గిరిజన రైతులకు సాంప్రదాయ సాగుకు అవసరమైన మొక్కలను, విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం జీకేవీధి మండలం దారకొండలో గంజాయి సాగును విడిచిన రైతులకు జీడిమొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ గత మూడేళ్లుగా మీరు గంజాయి సాగుకు దూరమైనప్పటికీ దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడినప్పటికీ ఈ ప్రాంతం పేరే చెబుతున్నారన్నారు. దీంతో ఈ ప్రాంతీయులపైనే కేసులు పెడుతున్నారన్నారు. గంజాయి సాగు వలన అధికంగా నష్టపోయింది గిరిజనులేనని గుర్తించుకోవాలన్నారు. ఈ సందర్భగా దారకొండ, గుమ్మిరేవుల, గాలికొండ, సీలేరు పంచాయతీల్లో ఉన్న గిరిజన రైతులకు 20వేల జీడిమామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి సిఐ అశోక్‌కుమార్, తహశీల్దార్ ప్రసాద్, సీలేరు ఎస్సై రామకృష్ణ, ఎంపిపి బోయిన కుమారి, దారకొండ సర్పంచ్ నడిగొట్ల రాజు, ఎంపిటిసి మాడి రామన్న, ఏపిఒ రాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర - గొలుగొండ: జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండేలా అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వాలంటీర్లు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన గొలుగొండ మండలంలో కొత్త ఎల్లవరం గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఉన్నత పాఠశాలకు వెళ్లి 3 తరగతి నుండి 10వ తరగతి వరకు క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్లాలని, మన గ్రామం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, వాలంటీర్‌లతో సహా జిల్లాలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నమోదుకాని, మధ్యలో మానివేసిన వారిని తిరిగి పాఠశాల, కాలేజీలలో చేర్పించడం, పాఠశాల, కళాశాలల్లో ఉన్నవారు తమ పేర్లు స్టూడెంట్ ఇన్ఫో పోర్టల్‌లో నమోదు చేసుకున్నదీ లేనిదీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులు ఇంటర్లో జాయిన్ అయ్యారా లేదా వివిధ కారణాలతో ఇంటి వద్దనే ఉండిపోయిన వారిని తదుపరి చదువులకు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి వారు చదువు కొనసాగించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో వాలంటీర్లు అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు. అనంతరం నాడు నేడు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జయరాం, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఎంఈఓ సత్యనారాయణ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మొదలైన శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష - పేదల పాలిట సుభిక్ష

విశాలాంధ్ర - భీమిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య మంత్రి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి మండలం మజ్జిపేట - మూలకుద్దు పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో బాగంగా అవంతి మాట్లాడుతూ జగనన్న సురక్షతో తక్షణమే సమస్యలు పరిష్కారం అవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు అవంతి చేతులు మీదుగా సర్టిఫికెట్ లు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల వైసిపి నాయకులు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఈనెల 14వ తేదీన జరిగే జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా 14వ తేదీన అడ్డు రోడ్డు ఎస్ వి ఎస్ డిగ్రీ కళాశాల వద్ద సుమారు 15 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ఐటిఐ డిప్లమో డిగ్రీ పి జి వరకు చదువుకున్న 18 ది 40 సంవత్సరాలు లోపు యువతీ యువకులు అర్హులైన వారి ని వెల్లడించారు.

మౌన సత్యాగ్రహ దీక్షలో రామదాసు

విశాలాంధ్ర - భీమిలి: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపుమేరకు నరేంద్ర మోడీ నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా దేశస్థాయిలో అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్లో విజయవాడ కేంద్రంగా జరుగుతున్న మౌన సత్యాగ్రహ దీక్షలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సమక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు తెడ్డు రామదాసు భీముని పట్నం నియోజకవర్గం తరపున పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో కషాయాల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర - ఆనందపురం: తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా చీడ పురుగులు నివారణకు రైతులకు ముందస్తు జాగ్రత్తగా బ్రహ్మాస్త్రం తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 5 రకాల ఆకులను 10 లీటర్ల ఆవు మూత్రంలో వేసి 3 లేదా 4 పొంగులు వచ్చేంత వరకు వేడి చేసి తర్వాత 48 గంటలు చల్లార్చి, ఒక పలుచని గుడ్డతో వడగట్టుకొని, ఎకరానికి 100 లీటర్ల నీటిలో రెండున్నర లీటర్ల బ్రహ్మాస్త్రంను కలుపుకొని స్ప్రే చేసుకోవాలని జిల్లా అధికారి మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎన్ఎఫ్ఏలు, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన నామపత్రాల పరిశీలన అనంతరం వాటిని అధికారులు ఆమోదించినట్లు జీవిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ తరఫున 10 మంది, వైకాపా తరఫున 10 మంది నామ పత్రాలు దాఖలు చేసారు. వాటిలో ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో వారందరినీ అర్హులుగా ప్రకటించారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉందని, 19వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -కూర్మన్నపాలెం: దువ్వాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెంబర్ 3 వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నా ఘటన దువ్వాడ రైల్వే స్టేషన్ బుదవారం జరిగింది. దువ్వాడ రైల్వే పోలీసులు అందించి సమాచారం మేరకు మృతుడికి 50 ఏళ్లు ఉంటాయని దువ్వాడ రైల్వే ఎస్.ఐ కె. శాంతారాం తెలిపారు. మృతుడు బ్లూ కలర్ టీ షర్ట్, నల్ల రంగు ట్రాక్, రబ్బరు చెప్పులు ధరించి ఉన్నాడని వివరించారు. మృత దేహాన్ని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.దీనిపైన దువ్వాడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడు వివరాలు తెలిసిన వారు 7673906010 నెంబరును సంప్రదించాలన్నారు.

ఆధార్ నమోదు శాశ్వత కేంద్రం పునః ప్రారంభం

విశాలాంధ్ర - చింతపల్లి: ఆధార్ శాశ్వత నమోదు కేంద్రాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతి, పిటిపిఆర్డి కొరుప్రోలు శ్రీనివాస్‌తో కలసి బుధవారం పునః ప్రారంభించారు. వివిధ ఫిర్యాదుల కారణంగా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు తాత్కాలికంగా మూసివేసినా ఆధార్ కేంద్రాన్ని ప్రజల అవసరార్థం ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ సూచనలతో ఎంపీడీవో ఆశాజ్యోతి ఆధార్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకపై ఆధార్ కేంద్రంలో ఎటువంటి ఫిర్యాదులకు తావు లేకుండా ప్రభుత్వము నిర్ణయించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆధార్ సేవలు అందించాలని ఎంపీడీవో ఆశా జ్యోతి ఆధార్ నిర్వాహకుడు కుడిపూడి వెంకటరమణకు సూచించారు. దీంతో మన్యంలోని ప్రజలకు ఆధార్ శాశ్వత కేంద్రం తిరిగి అందు బాటులోకి రావడంతో ఈ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ పాలనలో తలుపు తడుతున్న సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కొయ్యూరు: వైసీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు ముంగిళ్ళలోనే అందుతున్నాయని సర్పంచ్ చంద్రరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రీమల గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని అంతాడ సచివాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సీతారాం, ఆర్ఐ రాజన్నదొర ల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చంద్రరావు దౌనూరు ఎంపీటీసీ అప్పారావు ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గంగాధర్ తదితరులు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం అడుగులు ముందుకేస్తోందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు వైసీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పోతురాజు, సూరిబాబు, రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజల మద్దతు వైసీపీకే

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజల మద్దతు వైసీపీ ప్రభుత్వానికే మెండుగా ఉన్నదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చీడిపాలెం సచివాలయ పరిధిలో గల కాకరపాడు సింగవరం ఐటీడీఏ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే 275 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమన్న దొర, ఉప సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ గంగాభవాని, ఎంపీపీ రమేష్ , వైస్ ఎంపీపీ నూకాలమ్మ, జడ్పిటిసి నూకరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్, రాజబాబు, రమేష్, అరిమెల నాయుడు, చిన్నారావు తదితర పలువురు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

విశాలాంధ్ర - పెదబయలు: మనబడి నాడు నేడు పథకమునకు సంబంధించి బుధవారం పెదబయలు మండలంలో ఉన్న నూతనంగా మంజూరైన రెండవ విడత(ఫేజ్ 2ఎ) సంబంధిత ప్రధానోపాధ్యాయులు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల విద్యాశాఖ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది . సమావేశంలో ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెంటనే తయారు చేయుటకు అలాగే నాడు నేడు యొక్క నిబంధలను వివరించారు. నాడు నేడు పనులను సకాలంలో నాణ్యత లోపాలు లేకుండా ఎటువంటి అవినీతికి తావు లేకుండా పూర్తి చేయాలని పేరెంట్స్ కమిటీతో చర్చించి తీర్మానాలు చేసి అన్ని పనులను సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దారకొండలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దారకొండ-1, 2 సచివాయాలకు సంబంధించి వివిధ రకాల ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోయిన కుమారి, వైస్ ఎంపిపి సప్పగెడ్డ ఆనందరావు, లోతా దేముడు, ఎంపిడిఒ వై.ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ ప్రసాద్, డిటి కుమారస్వామి, విస్తరణ అధికారి జె.పాపారావు, ధారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, దారకొండ ఎంపిటిసి రామన్న, బిసి సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, జికేవీధి మండల సచివాలయ కన్వీనర్ కె.కృష్ణమూర్తి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బి.లక్ష్మణ్, వైసిపి పార్టీ నాయకులు మోహన్‌రావు, రామారావు, పిండి రామకృష్ణ, ఉప సర్పంచ్ నారాయణ పాల్గొన్నారు.

యూత్ సౌత్ ఏషియా బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్ ట్రయల్స్‌కు విశాఖ క్రీడాకారులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈనెల 16, 17 తేదీల్లో ఇండోర్ మధ్యప్రదేశ్‌లో జరగబోయే యూత్ ఇండియన్ టీం సెలక్షన్ ట్రయల్స్‌కు విశాఖజిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి,ఆరిలోవ సీ.ఐ.సోమశేఖర్ ఎంపికైన క్రీడాకారులకు పత్రాలను అందించి అభినందనలు తెలిపారు. మే నెల16 నుంచి 19 వరకు పాలకొల్లులో జరిగిన యూత్ స్టేట్ చాంపియన్షిప్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుల్లో మన రాష్ట్రంలో 7 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది,అందులో విశాఖపట్నంకి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఉండడం మనకి గర్వకారణం. సి.వెంకటఆశిష్, ఎం.హర్షవర్ధన్ బాబు వీరిద్దరిని విశాఖపట్నం డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ అసోసియేషన్ చైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, అధ్యక్షులు సునీల్ మహంతి, ముఖ్య కార్యదర్శి జి.భూషణ్ రావు అభినందిస్తూ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ అసోసియేషన్ కోశాధికారి బి.పరశురాములు, బాక్సింగ్ అర్జున అవార్డు గ్రహీత సీరా జయరాం, సాగర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరామవర్మ, ఇతర అసోసియేషన్ మెంబర్స్, కోచ్ ఆర్ సునీల్ రెడ్డి,పి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు వైకాపా ప్రభుత్వ రూపొందించిన పథకమే జగనన్న సురక్ష అని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని తహశీల్దార్ లచ్చా పాత్రుడు అన్నారు. తమ్మంగుల పంచాయతీ సర్పంచ్ నలిమితి లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావుల ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసిల్దార్ లచ్చా పాత్రుడు మాట్లాడుతూ వివిధ ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న ఎంతోమందికి మేలు చేయాలన్న శుభసంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష పథకం లబ్ధి పొందలేని ఎంతోమంది అర్హులకు సువర్ణ అవకాశం అన్నారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 11 రకాలైన వివిధ ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తమ్మంగుల పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

సృష్టి వరల్డ్ స్కూల్లో వరల్డ్ పేపర్ బ్యాగ్ డే

విశాలాంధ్ర - గాజువాక : ఉక్కునగరం సెక్టర్ - 11 సృష్టి వరల్డ్ స్కూల్ లో వరల్డ్ పేపర్ బ్యాగ్ డేను ఆదర్శవంతంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు, ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా పోరాడేందుకు, పాఠశాల ఆవరణములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సృష్టి వరల్డ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వరల్డ్ పేపర్ బ్యాగ్ డేను ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్లాస్టిక్‌కు నో చెప్పమని పేపర్ బ్యాగ్‌ల వాడకం అలవాటు చేసుకోవాలని విద్యార్థులను స్కూల్ యాజమాన్యం ప్రోత్సహించింది. విద్యార్థుల సృజనాత్మకతతో వారి స్వంత చేతితో తయారు చేసిన కాగితపు సంచులను సిద్ధం చేసుకునేలా ప్రోత్సహించే ఒక ఆకర్షణీయమైన కార్యాచరణను ఏర్పాటు చేయగా చాలా మంది విద్యార్థులు తమ పేపర్ బ్యాగ్‌లను రీసైకిల్ చేసిన మెటీరియల్‌తో తయారు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్లాస్టిక్ వద్దు కాగితపు సంచులే ముద్దు" అని అందరికీ తెలియజేయాలని చెప్పారు. ప్రిన్సిపాల్ చంద్రిక మాట్లాడుతూ జ్ఞానోదయం పొందిన విద్యార్థులు స్థిరమైన ఎంపికలను కలిగియుండి, కాగితపు సంచులను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నొక్కిచెప్పారు. పర్యావరణ స్పృహ ఉన్న వ్యక్తులను పెంపొందించడంలో సృష్టి వరల్డ్ స్కూల్ నిబద్ధతను మెచ్చుకుంటూ, ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని, ఈ ప్రయత్నం విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని, బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుతారని, ఇటువంటి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ పి. సుశీల రాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘన కంభం అభినందించారు.

ప్రో ఫైనాన్స్ ప్రారంభించిన అర్జూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అభివృద్ధి చెందుతున్న బీటూబీ రిటైల్ టెక్ ప్లాట్‌ఫారమ్ అయినటువంటి అర్జూ ఇండియా తన ఫిన్‌టెక్ సర్వీసు ప్రో ఫైనాన్స్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. కంపెనీ ప్రారంభించిన ఈ తాజా ప్రో ఫైనాన్స్ ఫిన్‌టెక్ సర్వీసు, ఆఫ్‌లైన్ రిటైలర్‌లు ఎదుర్కొంటున్న రెండు ప్రబలమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. స్టోర్‌లో అమ్మకాలను మరింతగా పెంచడం, దుకాణదారులకు అధిక-విలువ ఉత్పత్తులను విక్రయించడం లాంటి విషయాల్లో ఎంతగానో ఉపకరిస్తుంది. అర్జూ డిజిటల్-ఫస్ట్ విధానంలో.. అధిక-విలువైన వస్తువుల వ్యాపారంలో ఆఫ్‌లైన్ రిటైలర్ల అభివృద్ధికి ఇబ్బంది కలిగించే అడ్డంకులను తొలగిస్తుంది. పేమెంట్స్, కన్స్యూమర్ ఫైనాన్స్, బ్యాంక్ నేతృత్వంలోని ఆఫర్‌లను మిళితం చేసే వినూత్న చెక్‌అవుట్ సొల్యూషన్‌లను అందిస్తుంది. తద్వారా, రిటైలర్ లు తమ సవాళ్లని అధిగమించి వారి వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి అర్జూ ఎంతగానో ఉపయోగపడుతుందని అర్జూ సీఈఓ ఖుష్ నుద్ ఖాన్ చెప్పారు.

ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి వున్నాం

విశాలాంధ్ర - గాజువాక : గంగవరం పోర్టు యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి వుందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని జీపీయల్ స్పష్టం చేసింది. గంగవరం పోర్టు ప్రాంగణం లో సద్భావన సమావేశం నిర్వహించినట్టు యాజమాన్యం బుధవారం ఒక పత్రిక ప్రకటన లో తెలిపింది. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తాము సిద్ధంగా ఉన్నామని పోర్ట్ మేనేజ్‌మెంట్ భరోసా ఇస్తూ ఉద్యోగులు తమ విధులను పునఃప్రారంభించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. సూచనలను పరిగణనలోకి తీసుకోవటానికి, ఈ సంవత్సరానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి, గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ సిద్ధంగా ఉంది. అయితే, ఉద్యోగులు వెంటనే తమ విధులను తిరిగి ప్రారంభించటంతో పాటుగా , వచ్చే మూడు నెలల పాటు పోర్టు ప్రాంగణంలో పూర్తి శాంతిభద్రతలను నిర్వహించాలి. 25 మంది ఉద్యోగులను షరతులు లేకుండా తమ విధులు నిర్వర్తించేందుకు అనుమతించేందుకు కూడా పోర్ట్ మేనేజ్‌మెంట్ అంగీకరించింది.సస్పెండ్ అయిన నలుగురు ఉద్యోగులు తమ వివరణలు సమర్పించాలని గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులకు సూచించింది. మేనేజ్‌మెంట్ వాటిని సమీక్షించి, వారిని విధుల్లోకి తిరిగి తీసుకోవటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోనుంది. చివరగా, ఉద్యోగులందరినీ తిరిగి విధుల్లోకి చేరేలా ఒప్పించాలని ప్రతినిధులకు యాజమాన్యం విజ్ఞప్తి చేసింది, అదే సమయంలో సమస్యల పరిష్కారం కోసం అంతర్గతంగా చర్చను కొనసాగించి, పోర్ట్ లో శాంతిభద్రతలను తీసుకురావటానికి ప్రయత్నించనుంది. ఉద్యోగులకు అత్యుత్తమ సౌకర్యాలను అందించడానికి, వారి శ్రేయస్సుకు ఎల్లప్పుడూ భరోసా కల్పించే ప్రయత్నంను గంగవరం పోర్ట్ యాజమాన్యం చేస్తూనే ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొంది.

బంగారమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక పరిధి 60వ వార్డు పవనపుత్ర కాలనీ ప్రాంతానికి చెందిన చెల్లిబోయిన బంగారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ దేవన్ బుధవారం మృతురాలు ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని జైతవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పి.గోపి రైతు భరోసా కేంద్రం ద్వారా పాడిరైతులకు గడ్డివిత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఈ గడ్డి వేయడం వలన నాణ్యమైన పాలు వస్తాయన్నారు. రైతుభరోసా కేంద్రంలో కాకిజొన్న, మొక్కజొన్న, అలసంద, గడ్డివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ గౌరీ శంకర్, పశువర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ సహాయకులు ఎ.రమణ, మండల మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ కూరచా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు సీఐల బదిలీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో పనితనం ఆధారంగా బదిలీలు చోటుచేసుకుంటున్నయి. తాజాగా బుధవారం కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఏడుగురు సీఐలను నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ బదిలీ చేశారు. వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐలను విశాఖ రేంజ్‌కు సరెండర్ చేశారు. నార్త్ ట్రాఫిక్ సర్కిల్ సిఐగా పనిచేస్తున్న ఎస్.సాయిని కంచరపాలెం లాండ్ ఆర్డర్ సీఐగా పోస్టింగ్ ఇచ్చారు. నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐగా పని చేస్తున్న డి.రమేష్‌ను భీమిలి లా అండ్ ఆర్డర్ సిఐగా బదిలీ చేశారు. వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐగా పనిచేస్తున్న కె. దుర్గాప్రసాద్ ను సిటీ ఎస్‌బీ 2లో నియమించారు. సిటీ విఆర్ డిసిపి 2 లాండరు లా అండ్ ఆర్డర్ వద్ద పనిచేస్తున్న జిడి బాబును మల్కాపురం లా అండ్ ఆర్డర్ సిఐగా నియమించారు. కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐగా పనిచేస్తున్న ఎస్.విజయ్ కుమార్‌ను విఆర్‌కు బదిలీ చేశారు. పెందుర్తి లా అండ్ ఆర్డర్ సిఐగా పనిచేస్తున్న గొలగాని వెంకట అప్పారావును విశాఖ రేంజ్‌కు సరెండర్ చేశారు. భీమిలి లా అండ్ ఆర్డర్ సిఐగా పనిచేస్తున్న లక్ష్మణమూర్తిని విశాఖ రేంజ్‌కు సరెండర్ చేశారు.

సరిహద్దు సమస్య పరిష్కరించేంత వరకు పథకాల నిలుపుదలకు చర్యలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల సమస్య పరిష్కారమయేంతవరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలువుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక తాసిల్దార్ సిహెచ్. నాగమ్మ స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఓమ్మి గ్రామానికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రాయపాడు గ్రామానికి సరిహద్దుల సమస్య నెలకొంది అన్నారు. అయితే ఈ విషయంపై ఆయా రాష్ట్రాల అధికారులతో చర్చ గోష్టి జరపగా రాయపాడు గ్రామస్తులు ఇటు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతూ అటు ఒరిస్సా రాష్ట్ర పథకాలు కూడా పొందుతున్నట్లు చర్చ గోస్టి లో తేలింది అన్నారు. అలాగే ఇటీవల కాలంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరో పట్టాలు కూడా రాయపాడు లో గల 15 కుటుంబాలు కూడా పొంది ఉన్నట్లు తేలిందన్నారు. ఆ గ్రామం ఒరిస్సాకు చెందిందా లేదా ఆంధ్రకు చెందిన అన్నది విషయం సందిగ్ధం కావడంతో ఇరు రాష్ట్రాల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడానికి ఇరు రాష్ట్రాల అధికారుల సమక్షంలో నిర్ణయించడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక పంపడం జరుగుతుందన్నారు.

వాలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు చేయడం తగదు

విశాలాంధ్ర - చింతపల్లి : గ్రామ వాలంటీర్ల వ్యవస్థ పై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం తగదని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ చేయాలనే సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని అన్నారు. ప్రతి 50 కుటుంబాలకు నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ప్రజల అవసరాలను తీరుస్తున్న గ్రామ వాలంటీర్ల పై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, గ్రామ వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తుందని, అటువంటి గ్రామ వాలంటీర్ల పై అసత్య ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. గ్రామ వాలంటీర్ల పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవడంతో పాటు, వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.